కదనభేరి సభకు తరలిరావాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి భూపతిరెడ్డి

గంగాధర, మార్చి 9: కరీంనగర్‌లోని ఎస్సారార్ కళాశాల మైదానంలో ఈ నెల 12న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహిస్తున్న కదనభేరి సభకు బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పార్టీ అసెంబ్లీ ని యోజకవర్గ ఇన్‌చార్జి పన్యా ల భూపతిరెడ్డి, మాజీ ఎమ్మె ల్యే సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు. మండలంలోని మధురానగర్‌లో శనివారం వారు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో కదనభేరి సభ సన్నాహక సమావేశం ని ర్వహించారు. సభకు జన సమీకరణ, రూట్ మ్యాప్ వంటి వాటిపై చ ర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ, గ్రామస్థాయిలో కార్యకర్తలు సమన్వయంతో ప్రజలను సభకు తరలించాలని పేర్కొన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్ రావు, మాజీ సర్పంచులు వేముల దామోదర్, కంకణాల విజేందర్‌రెడ్డి, ఆకుల శంకరయ్య, శ్రీమల్ల మేఘరాజు, ముక్కెర మల్లేశం, పొట్టల కనక య్య, నాయకులు కరబూజ తిరుపతిగౌడ్, వేముల అంజి, లింగాల దుర్గయ్య, పంజాల ఆంజనేయులు, రామిడి సురేందర్, ఉప్పుల గంగాధర్, కర్ర శ్రీనివాస్‌రెడ్డి, తూం మల్లారెడ్డి, సుంకె అనిల్, వడ్లూరి ఆదిమల్లు, తోట నాంపెల్లి, తోట మహిపాల్, ఎండీ అబ్బాస్, దోమకొండ మల్లయ్య, రొండ్ల వెంకట్‌రెడ్డి, నిమ్మనవేణి ప్రభాకర్, వేముల శ్రీధర్, రేగుల తిరుపతి, మామిడిపల్లి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలి

- 12న కదనభేరి సభను విజయవంతం చేయాలి
- వినోద్ అన్న ఉంటేనే మనకు కొండంత బలం
- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

తిమ్మాపూర్, మార్చి 9: కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ ఎక్కడికక్కడ ఎండగట్టాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ సూచించారు. తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రావుల రమేశ్ నివాసంలో శనివారం సాయంత్రం ఆయన మండలంలోని ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడారు. ప్రజలు మార్పును కోరుకున్నారని, కానీ కాంగ్రెస్ పార్టీ ఊహించని మార్పును ప్రజలకు గిఫ్టుగా ఇచ్చిందని ఎద్దేవా చేశారు. 100 రోజుల్లో పచ్చని పంట పొలాలన్నీ ఎండిపోయి మార్పు కనిపిస్తున్నదని అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరికీ భయపడొద్దని, సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ప్రశ్నించాలన్నారు. గత ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికే కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేపట్టడం లేదన్నారు. నియోజకవర్గంలోని నీళ్లు మొత్తం మంత్రులు వారి నియోజకవర్గాలకు తరలించుకుపోయారని, మరో వారం పది రోజుల్లో నీటి ఎద్దడి మరింత తీవ్రం కానుందన్నారు. ఈ నెల 12న కరీంనగర్‌లో నిర్వహించే కదనభేరి సభకు నియోజకవర్గం నుంచి 25 వేల మందిని తరలించనున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. మనం అధికారంలో లేకున్నా.. వినోద్‌కుమార్ ఎంపీగా ఉంటే మనకు కొండంత బలం అని అన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రావుల రమేశ్, రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, ఎంపీటీసీలు కవ్వంపల్లి పద్మ, కొమురయ్య, సంపత్‌రెడ్డి, నాయకులు పాశం అశోక్ రెడ్డి, దుండ్ర రాజయ్య, పొన్నం అనిల్ గౌడ్, బోయిని తిరుపతి పాల్గొన్నారు.

హాజరైన ముఖ్య కార్యకర్తలు, నాయకులు.

అన్నవరం దేవేందర్‌కు ఆహ్వానం

కమాన్‌చౌరస్తా, మార్చి 9: న్యూఢిల్లీలో కేంద్ర సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 11 నుంచి నిర్వహించే 'ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్-2024'లో పాల్గొనేందుకు కరీంనగర్‌కు చెందిన రచయిత అన్నవరం దేవేందర్‌కు శనివారం ఆహ్వానం అందింది. అన్నవరం దేవేందర్‌కు పలువురు కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు అభినందనలు తెలిపారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

కొత్తపల్లి, మార్చి 9: చింతకుంట గ్రామంలో శరత్ మ్యాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి దవాఖాన ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వైస్ ఎంపీపీ భూక్యా తిరుపతినాయక్ ప్రారంభించారు. వైద్యులు సుమారు 100 మంది గ్రామస్తులకు కంటి పరీక్షలు చేశారు. ఇక్కడ మాజీ వార్డు సభ్యురాలు నజీమా, నాయకులు సలీం, ఉస్మాన్, అన్వర్, జబ్బార్, ఇర్ఫాన్, లక్ష్మి తదితరులు ఉన్నారు.

మంత్రికి వినతి

తెలంగాణచౌక్, మార్చి 9: రజకుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు శనివారం వినతి పత్రం అందజేసినట్లు తెలంగాణ రజక సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పూసాల సంపత్ తెలిపారు. రజక వృత్తిని కార్మిక శాఖ పరిధిలోకి తీసుకురావాలని, 50 సంవత్సరాలు పైబడిన రజక వృత్తిదారులకు నెలకు రూ. మూడు వేల పింఛన్ ఇవ్వాలని, వెయ్యి కోట్ల నిధులతో రజక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించిన మంత్రికి రజక సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట రజక సంఘం నాయకులు తిరుపతి, మల్లేశం, శంకర్ ఉన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

తిమ్మాపూర్ రూరల్, మార్చి 9: అల్గునూర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రంలో శనివారం ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిపక అధికారి వెంకన్న, రిటైర్డ్ లెక్చరర్ ఉమాపతిరాజు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నష్ట పరిహారం చెల్లించాలి

చొప్పదండి, మార్చి 9: వడగళ్ల వాన బాధితులకు ఎకరానికి పదివేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుమ్లాపూర్ గ్రామంలో శనివారం 'లాభార్తి మిలన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీని ప్రస్తుత ప్రభుత్వం నెరవేర్చేందుకు ఏ చట్టం అడ్డు వస్తుందో మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ, మాజీ ఉపసర్పంచ్ విలాసాగరం అంజయ్య, నాయకులు పాల్గొన్నారు.

పీఆర్సీ ప్రకటనపై ఆర్టీసీ ఉద్యోగుల హర్షం

తెలంగాణచౌక్, మార్చి 9: ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ ఇస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించడంపై ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వైస్ చైర్మన్ జక్కుల మల్లేశం గౌడ్, రీజినల్ అధ్యక్షుడు టీపీ రెడ్డి, కార్యదర్శి ఎన్ఆర్ రాజు శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని మంత్రిని కోరారు.

ఆధార్ కేంద్రం ఏర్పాటు

తెలంగాణచౌక్, మార్చి 9: నగరంలోని 47 డివిజన్ (పాతబజార్)లోని రిషి కాన్వెంట్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రాన్ని కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహమాన్, రిషి విద్యాసంస్థల చైర్మన్ కామారపు చెన్నప్ప శనివారం ప్రారంభించారు. ఈ అవకాశాన్ని డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆలిండియా యూనివర్సిటీ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

కొత్తపల్లి, మార్చి 9: నగర శివారులోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల క్రీడాకారులు అనిల్‌కుమార్, కిశోర్, ఎస్ దివాకర్ ఆలిండియా యూనివర్సిటీ పోటీలకు ఎంపికైనట్లు పీడీ ఎండీ సర్వర్ పేర్కొన్నారు. క్రీడాకారులను కళాశాల ప్రిన్సిపాల్ లావణ్య, బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు.

క్రీడాకారులకు అభినందన

కొత్తపల్లి, మార్చి 9: మహారాష్ట్రలోని స్వామి రామనంద్ తీర్థ మరట్వాడా విశ్వవిద్యాలయంలో ఈనెల 10న జరిగే ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ క్రాస్ కంట్రీ పోటీలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఆరుగురు క్రీడాకారులు ఎంపికయ్యారు. క్రీడాకారులు చుక్కల ఐశ్వర్య, సభ మనుష, అఖిల, కిరణ్, జాన్, శ్యాంకుమార్‌తో పాటు కోచ్, మేనేజర్ దుగ్యాని ఆంజనేయులును శాతవాహన యూనివర్సిటీ వీసీ ఎస్ మల్లేశం, స్పోర్ట్స్ బోర్డు డైరెక్టర్ మునావర్, ఫిజికల్ డైరెక్టర్లు విజయ్‌కుమార్, నాగేశ్వర్‌రావు, శ్రీధర్‌రావు, రవికుమార్, జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు.

అభివృద్ధి పనులను వేసవిలోగా పూర్తి చేస్తాం

- మేయర్ వై సునీల్‌రావు

36వ డివిజన్‌లో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న మేయర్ సునీల్‌రావు

కార్పొరేషన్, మార్చి 9: నగరంలో ప్రస్తుతం చేపడుతున్న అభివృద్ధి పనులన్నింటినీ వేసవిలోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని మేయర్ యాదగిరి సునీల్‌రావు తెలిపారు. గత నాలుగేళ్లలో నగరంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేశామన్నారు. శనివారం స్థానిక 36వ డివిజన్‌లో రూ.23 లక్షల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగరంలోని శివారు ప్రాంతాల్లో కొత్తగా ఏర్పడ్డిన కాలనీల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. వేసవిలో ప్రజలకు తాగునీరు అందించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. కేసీఆర్ పాలనలో ఎల్ఎండీలో 10 టీఎంసీల నీరు తగ్గకుండా చూశారని, దీనికి అనుగుణంగానే అప్పటి ప్రభుత్వం జీవో కూడా ఇచ్చిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం డ్యాం నీటిని దిగువకు విడుదల చేస్తుండడంతో ఎల్ఎండీలో నీటి సామర్థ్యం తగ్గుతోందన్నారు. దీంతో వేసవిలో తాగునీటికి చాలా ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 10 టీఎంసీల నీటి నిల్వను పాటించాలన్నారు. డ్యాంలో నీళ్లు లేకపోతే ఎస్ఆర్ఎస్పీ కాకతీయ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గుగ్గిళ్ల జయశ్రీ-శ్రీనివాస్, నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది, డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వ్యతిరేకతను తట్టుకోలేకే దౌర్జన్యం

- మంత్రి, సీఎం డైరెక్షన్‌లోనే రెచ్చిపోతున్న కాంగ్రెస్ నేతలు
- ఇసుక దందాను అడ్డుకున్నందుకే బీఆర్ఎస్ నేతలపై దాడి
- టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్
- దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్

నర్సింహులపల్లిలో బాధితుడు విజేందర్‌ను పరామర్శించి, మాట్లాడుతున్న టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్

వీణవంక, మార్చి 9: రాష్ట్ర సర్కారుపై రోజురోజుకూ పెరిగిపోతున్న వ్యతిరేకతను తట్టుకోలేకే కాంగ్రెస్ నాయకులు దౌర్జన్యానికి దిగుతున్నారని టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్ మండిపడ్డారు. ఇసుక దందాను అడ్డుకున్నాడనే నెపంతో నర్సింహులపల్లికి చెందిన విజేందర్‌పై మాజీ సర్పంచ్ కవితారెడ్డి, ఆమె భర్త కోమల్‌రెడ్డి దాడి చేశారని ఆరోపించారు. శనివారం గెల్లు శ్రీనివాస్.. విజేందర్‌ను పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ, మంత్రి పొన్నం, సీఎం రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లోనే కాంగ్రెస్ నాయకులు రెచ్చిపోతున్నారన్నారు. ఈ క్రమంలోనే విజేందర్‌పై దాడులకు తెగబడ్డారన్నారు. పోలీసులు చట్టబద్ధంగా వ్యవహరించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మంత్రి పొన్నం ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే సహించబోమని హెచ్చరించారు. ఉద్యమ పార్టీ అయిన బీఆర్ఎస్‌కు బలమైన కార్యకర్తల సైన్యం ఉన్నదని, ఎదురు దాడికి దిగితే కాంగ్రెసోళ్లు తట్టుకోలేరన్నారు. మా కార్యకర్తల జోలికి వస్తే ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ సంగ స్వరూపా సమ్మయ్య, మాజీ సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, నాయకులు కర్ర కొండాల్ రెడ్డి, హరీశ్, అరుణ్, రాకేశ్, పూదరి కృష్ణ, నల్ల కోమల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఇరువర్గాలపై కేసు నమోదు

వీణవంక, మార్చి 9 : మండలంలోని నర్సింహులపల్లి గ్రామంలో ఇరువర్గాల మధ్య గొడవ జరుగగా నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు.ఎస్ఐ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నర్సింహులపల్లి గ్రామానికి చెందిన అలుగువెళ్ళి కవిత శుక్రవారం రాత్రి ఇంటి ముందు నిలబడి కోతులను కొట్టడానికి చేతిలో కర్ర పట్టుకోగా అదే గ్రామానికి చెందిన అంబరగొండ విజేందర్ బూతులు తిడుతూ ఆమె చేతిలో ఉన్న కర్రను తీసుకొని ఇంటి గేటును పగులగొట్టి, కాళ్ళకు ఉన్న చెప్పు తీసుకొని జుట్టుపట్టి కింద పడేసి చెప్పుతో తలపై కొట్టాడని, పాత పగలు మనసులో పెట్టుకొని అకారణంగా దాడి చేశాడని, అడ్డువచ్చిన కవిత బిడ్డను చెప్పుతో కొట్టాడని అలుగువెళ్ళి కవిత ఫిర్యాదు చేయగా అంబరగొండ విజేందర్‌పై, నర్సింహులపల్లి గ్రామానికి చెందిన అంబరగొండ విజేందర్ తన స్వంత పనిపై శుక్రవారం రాత్రి ఎంపీటీసీ ఇంటికి వెళ్ళి తిరిగి తన బైక్‌పై వస్తుండగా అకారణంగా అలుగువెళ్ళి కవిత , ఆమె భర్త కోమల్‌రెడ్డి బైక్‌కు అడ్డం తిరిగి ఆపి బూతులు తిట్టుకుంటూ తన చేతిలో ఉన్న కర్రతో విజేందర్ తలపై కొట్టగా గాయాలయ్యాయి.తర్వాత కోమల్‌రెడ్డి వచ్చి అదే కర్రతో మళ్ళా విజేందర్ తలపై కొట్టాడని, వారి కూతురు కూడా వచ్చి బూతులు తిడుతూ చెప్పుతో కొట్టిందని, ఎన్నటికైనా చంపుతామని బెదిరించారని విజేందర్ ఫిర్యాదు చేయగా అలుగువెళ్ళి కవిత, కోమాల్‌రెడ్డి, నీరజపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073. NT-311806-All

★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5. NT-327958-All

కోర్టు కేసులు

★మీరు మీ కోర్టు కేసులతో బాధ పడుతున్నారా? NOC ఇబ్బందులు ఉన్నాయా? ఎంత క్లిష్టమైన కేసులైనా తక్కువ Feesతో నమ్మకమైన లాయర్‌తో Solve చేస్తాం. GLS, L.B.నగర్, Hyd. 7893011777. NT-311861-All

CHANGE OF NAME

★I, DUSA RANJITA PRABHAKAR, R/o. 3-93/2/A/1, Road No. 8, Revenue Colony, Theegalaguttapally, Karimnagar, TS. Changed My Name as ANMANDLA RAMYASREE, W/o. Munendar Prasad. NT-319479

★I, TIKKALA NAGARAJU, S/o. Tikkala Limbaiah, R/o. 1-116, Marrimadla, Rajanna Sircilla, TS. have Changed My Name as THIKKALA NAGARAJU, S/o. Thikkala Limbaiah. NT-319479

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571
91827 77194

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

ఉత్సాహంగా 'అల్ఫోర్స్ కౌస్తూబమ్'

నృత్యం చేస్తున్న విద్యార్థులు

కమాన్‌చౌరస్తా, మార్చి 9: జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్‌నెక్ట్స్ మైదానంలో 'కౌస్తూబమ్' పేరిట పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని కలెక్టర్ పమేలా సత్పతి, డాక్టర్ ఎల్ రాజభాస్కర్ రెడ్డి, విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం

తిమ్మాపూర్/కమాన్‌చౌరస్తా/కరీంనగర్ రూరల్, మార్చి 9: రామకృష్ణ కాలనీలోని శ్రీ గంగాభవానీ శంకరాలయంలో శనివారం అర్చకుడు ఉరుమడ్ల కిరణ్ శర్మ ఆధ్వర్యంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని శివపార్వతుల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలు చేశారు. బీఆర్ఎస్ నాయకులు దావు సంపత్ రెడ్డి, సిరికొండ అంజన్ రావు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. వేడుకల్లో తహసీల్దార్ కోడం కనకయ్య, ఆలయ చైర్మన్ గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ మీసాల అంజయ్య, సొసైటీ చైర్మన్ గుజ్జుల రవీందర్ రెడ్డి, నాయకులు ప్రణీత్ రెడ్డి, సుగుర్తి జగదీశ్వరాచారి, తిరుపతిరెడ్డి, ఆలయ సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. అలాగే, జిల్లా కేంద్రంలోని దేవుళ్లపురి కాలనీలో గల శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర శివాలయంలో శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. ఆలయ చైర్మన్ డాక్టర్ మాణిక్యం, మంజుల, సురేశ్, కిన్నెర సురేశ్, గంజి కాశీనాథ్, భక్తులు పాల్గొన్నారు. కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లిలోని ఉమామహేశ్వర స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ బోగొండ లక్ష్మి-ఐలయ్య పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ భూసేకరణ పనుల్లో వేగం పెంచాలి

- కలెక్టర్ పమేలా సత్పతి
- అధికారులతో సమీక్ష

మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

కలెక్టరేట్, మార్చి 9: జగిత్యాల-కరీంనగర్ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా చేపట్టిన భూసేకరణ పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి నిర్మాణ పనులపై శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి సంబంధిత అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు నిర్మాణం కోసం 13 గ్రామాల్లో భూమి సేకరిస్తున్నట్లు వెల్లడించారు. ఆయా గ్రామాల్లో భూసేకరణ పూర్తి కావస్తున్నా, మిగతా భూమి కూడా సత్వరమే సేకరించాలని సూచించారు. సంబంధిత భూనిర్వాసితులకు పరిహారం అందించేందుకు భూసర్వే పనులు పకడ్బందీగా చేపట్టాలన్నారు. నిర్వాసితులు కోల్పోతున్న వ్యవసాయ భూములు, ఇండ్లు, బావులు, చెట్లు, పైపులైన్లు, షెడ్లు, తదితరాల వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఏ ఒక్క వివరం తప్పిపోకుండా తిరిగి తనిఖీ చేయాలన్నారు. నిర్వాసితులకు అన్యాయం జరుగకుండా చూడాలని, రోడ్డు నిర్మాణం కోసం భూములను త్యాగం చేస్తున్నారని, మానవతా దృక్పథంతో న్యాయం చేయాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. మే వరకు పరిహారం పంపిణీ పూర్తి చేయాలన్నారు. అంతకుముందు రోడ్డు పనులకు సంబంధించిన పూర్తి వివరాలు సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే సత్యం కలెక్టర్‌తో చర్చించారు. కార్యక్రమంలో నేషనల్ హైవే రోడ్స్ అథారిటీ ప్రాజెక్టు డైరెక్టర్ మాధవి, మేనేజర్ నవకాంత్, ఆర్డీవో మహేశ్వర్, అధికారులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఏ దేశం నుంచి నిధులు తీసుకొస్తారు'

రామడుగు(చొప్పదండి)/గంగాధర, మార్చి 9: కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తుందని అన్ని సర్వేలు చెబుతున్నాయని, ఇక్కడ కాంగ్రెస్ ఎంపీలను గెలిపిస్తే అప్పుల్లో ఉన్న తెలంగాణను ఆదుకోవాలంటే నిధులు ఎక్కడి నుంచి తీసుకొస్తారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. రామడుగు మండలం గోపాల్‌రావుపేట, రామడుగు, శ్రీరాములపల్లె, గంగాధర మండలం గంగాధర, లక్ష్మీదేవిపల్లి, బూరుగుపల్లి, ర్యాలపల్లి గ్రామాల్లో శనివారం ఆయన ప్రజాహిత యాత్ర చేపట్టారు. అలాగే, గోపాల్‌రావుపేట-గుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో సదుపాయాల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభతో కలిసి అంబులెన్స్‌ను ప్రారంభించారు. గోపాల్‌రావుపేట అంబేద్కర్ కాలనీలో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గోపాల్‌రావుపేటలో 56 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు సత్యప్రసన్న, నాయకులు, వైద్యులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, మార్చి 9: నగరంలో విద్యుత్ తీగల కింద ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు, లైన్ షిఫ్టింగ్, తదితర పనులు చేపడుతున్నందున భగత్‌నగర్, ముకరంపుర, గీతాభవన్ నుంచి మున్సిపల్ ఆఫీస్ వరకు, పోలీస్ హెడ్ క్వార్టర్స్, కలెక్టరేట్ కాంప్లెక్స్ ఎదుట ఉన్న ప్రాంతానికి ఆదివారం ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్-2 ఏడీఈ సుధీర్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పద్మనగర్, ప్రోస్టాప్ ఏరియా, ఇండస్ట్రియల్ ప్రాంతం, ప్రగతినగర్, సాయిబాబా గుడి ఏరియాకు ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ ఏరియా, బుల్ స్టేషన్, కరీంనగర్ డెయిరీ, శ్రీహరినగర్, సంతోష్‌నగర్, వినాయకనగర్, కుర్మవాడ ప్రాంతాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. అలాగే, 33/11కేవీ రేకుర్తి, కొత్తపల్లి, శాతవాహన యూనివర్సిటీ, బద్దిపల్లి, ఆసిఫ్‌నగర్, బావుపేట, ఖాజీపూర్, నగునూర్, బొమ్మకల్, మొగ్దుంపూర్, చెర్లభూత్కూర్ సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు కరీంనగర్ రూరల్ ఏడీఈ రాజు ఒక ప్రకటనలో తెలిపారు.

మెడికల్ రిప్ల ఐదో రాష్ట్ర మహాసభలు

విద్యానగర్, మార్చి 9 : కరీంనగర్‌లోని పద్మశాల